మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి..

### నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట, నవంబరు 21 ప్రభాతవార్త :** ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి మండలాల ప్రత్యేక అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. వివిధ సమస్యలపై 15 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు మయాక్‌మిత్తల్, పద్మజారాణి, ఏఓ నర్సింగ్‌రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

## ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి..

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 ప్రభాతవార్త:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 12 మంది ఫిర్యాదుదారుల వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబందిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజావాణిలో 8భూ ఫిర్యాదులు, 2భార్యాభర్తల ఫిర్యాదులు, 2పరస్పర గొడవల ఫిర్యదులను ఎస్పీ స్వీకరించారు.



ఫిర్యాదుదారులతో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ అపూర్వరావు

## ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 21 ప్రభాతవార్త :** ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి మండలాల ప్రత్యేక అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. వివిధ సమస్యలపై 26 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పిడి డిఆర్‌డిఎ నరసింగరావు, సిపిఓ భూపాల్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించండి..

### జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం...

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారుల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాష అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల దరఖాస్తులను ఆమె స్వీకరించారు. పెన్షన్‌లకు సంబందించి దరఖాస్తులు 9, ఇతర శాఖలకు సంబందించిన దరఖాస్తులు 9 మొత్తం (18) దరఖాస్తులను ఆమె స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సత్వరమే పరిస్కరించాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష

### జాతీయ రహదారిపై

## ఘోర రోడ్డు ప్రమాదం..!

**ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన బస్సు.. ముగ్గురు మృతి,పదిమందికి గాయాలు..**

**నాలుగు గంటలపాటు స్థంభించిన జాతీయ రహదారి..**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని ముమ్మళ్ల పల్లి గ్రామ సమీ పంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి చెరుకు ట్రాక్టర్ ను గరుడబస్సు ఢీ కొట్టింది. ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లోని మియాపూర్ ఒకటో డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 48 మంది ప్రయాణికులతో బెంగుళూరుకు బయలు దేరింది ముమ్మళ్లపల్లి గ్రామ సమీపాన రాగానే ముందు వెళ్తున్న చెరుకు ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో బస్సు డ్రైవర్ ఆంజనేయులు (36)క్లీనర్ సందీప (25) ప్రయాణికుడు వడ్డె శ్రీను(45) వారు అక్కడికక్కడే మృతి చెందారు. బస్సులో మరో 10మందికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయంతో హైవే 108 అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించారు. 4గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నాగేశేఖర్ రెడ్డి సంఘటన స్థలంలో ట్రాఫిక్ క్లియర్ చేసి రాకపోకలు కొనసాగించారు.



సంఘటన స్థలం అనంతరం పంచనామ నిర్వహిస్తున్న కొత్తకోట పోలీసులు

## తరగని విజ్ఞానం..!

**గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..**

**రెండు కోట్లతో కొత్త గ్రంథాలయ భవనం..**

**జిల్లా కవులు, కళాకారుల కావ్యాలు అందుబాటులోకి**

**ముగిసిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..**

**ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 21 ప్రభాతవార్త :** విజ్ఞానం తరగని గని అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పిఎసిఎస్ మీటింగ్ హాలులో సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ప్రగతికి దోహదం చేస్తుందని, ప్రతి ఒక్కరు విద్యనభ్యసించాలని సూచించారు. విద్య సంస్కారం, జీవిత పాఠాలు కూడా నేర్పిస్తుందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని వెల్లడించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో రానున్న మూడు మాసాల్లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి కానుందని తెలిపారు. అందులో అన్ని సౌకర్యాలతో పాటు అన్ని రకాల పుస్తకాలు, నాగర్‌కర్నూల్ జిల్లా కవులకు సంబంధించిన కావ్యాలు చరిత్రలు అందుబాటులో ఉండేలా నేటితరం విద్యార్థులకు కందనూలు కవులు, కళాకారుల చరిత్రను అందుబాటులో ఉంచుతామని వివరించారు. విజ్ఞానమనేది తరగనిది, వయసుతో సంబంధం లేకుండా జ్ఞానాన్ని సంపాదించడమనేది నిరంతర ప్రక్రియ అని గ్రంథాలయాలను నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తానన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యతో పాటు జ్ఞానాన్ని అందిస్తాయని ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలు, గ్రంథాలను చదివి జ్ఞానం పెంచుకోవాలని కోరారు. గ్రంథాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. నియోజకవర్గంలో విద్యను బలోపేతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబురావు, బిజినేపల్లి ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి వెంకటయ్య, లైబ్రరీ సెక్రెటరీ సుబ్బయ్య, జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి మంగివిజయ్, బంగారయ్య, కరణ్‌లాల్, మోతిలాల్, వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, ముచ్చర్ల దినకర్, కల్వకోల్ మద్దిలేటి, గ్రంథాలయ సిబ్బంది అరుంధతి, పరమేశ్వరి, జిలాని, అలివేలు, తాజుద్దిన్, సంతోష్, పవన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

# పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి..

# అవకాశాలు కల్పిస్తాం..!

**కొన్ని రాష్ట్రాల సచివాలయాల కంటే మన కలెక్టరేట్లు పెద్దవి..**

**వివిధ పనుల కోసం వచ్చే ప్రజల**

**పనులన్నీ ఒకేచోట పూర్తయ్యే అద్భుత భవనాలు..**

**14 లక్షల మంది వలసల నుండి**

**14 మంది కూడా వలస పోకుండా చేస్తాం..**

**సాధ్యమైనంత త్వరగా పాలమూరు పనులు పూర్తి**

**అధికారులతో కలిసి సీఎం పర్యటన ..**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్, నవంబరు 21 ప్రభాతవార్త :** కొన్ని రాష్ట్రాల సచివాలయాలు తెలంగాణ రాష్ట్రంలో నూతనంగ నిర్మించిన కలెక్టరేట్ల కంటే కూడా చిన్నవని, మన సమీకృత కలెక్టరేట్ కార్యాలయాలు సువిశాలంగా ప్రజలందరికి ఒకేచోట సేవలందించే విధంగా ఉన్నాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. డిసెంబర్ 4వ తేదీన సీఎం కెసిఆర్ మహబూబ్‌నగర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ వెంకటేశ్వర్లు సహా జిల్లా ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పట్టణంలో పర్యటించారు. నూతన కలెక్టరేట్, నెక్లెస్ రోడ్డు, శిల్పారామం, పార్టీ కార్యాలయం, పాత కలెక్టరేట్ కార్యాలయాలను పరిశీలించారు. కొత్త కలెక్టరేట్ కార్యాలయం వద్ద విలేఖరులతో మాట్లాడారు. కొన్ని రాష్ట్రాల సచివాలయలు మన కలెక్టరేట్ల కంటే పరిమాణంలో చిన్నవని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలులో సచివాలయాన్ని గుడారాల్లో నడిపారని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని పలు కార్యాలయాల్లో వివిధ పనుల మీద వచ్చే ప్రజలు, అధికారులు అందిని ఒకేచోట కలిసి తమ సమస్యలు పరిష్కారం అయ్యేలా కొత్త కలెక్టరేట్ ఉపయోగపడుతుండడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు, నూతన కలెక్టరేట్లు, క్రీడా ప్రాంగణాలు, మిషన్ భగీరథ, ప్రాజెక్టులు సహా అనేక నూతన పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తమ అనుభవాన్ని రంగరించారని మంత్రి పేర్కొన్నారు. కొత్త కలెక్టరేట్ పక్కనుంచి జాతీయ రహదారి, సమీపంలోనే బైపాస్ రోడ్డువల్ల ప్రజలు త్వరగా చేరుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. పాత కలెక్టరేట్ స్థానంలో అధునాతన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయనున్నట్లు ఈ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని అన్నారు. పాత కలెక్టరేట్ ఆవరణలోనే పెద్దమాల్ నిర్మిస్తామని అన్నారు. ప్రస్తుతం పట్టణానికి ఒక బైపాస్ ఉండగా త్వరలో చించోలి హైవే రూపంలో మరో బైపాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్త హైవే పనులు డిసెంబర్‌లో ప్రారంభమవుతాయని వివరించారు. కెసిఆర్ అర్బన్ ఎకో పార్కులో 800ల రకాల పక్షులు ఉండేలా బర్డ్స్ అండ్ క్లోజర్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. పట్టణం గుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కాలువలు వెళ్తాయన్నారు. ఐటిపార్కు, ఫుడ్‌పార్కు ఏర్పాటు వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 14 లక్షల మంది వలసల నుంచి 14 మంది కూడా వలస పోకుండా చేస్తామని మంత్రి తెలిపారు.

**అద్భుత పర్యాటక ప్రాంతంగా శిల్పారామం...**

పట్టణంలో నిర్మితమవుతున్న శిల్పారామం, మిని ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, సస్పెన్షన్ బ్రిడ్జి అన్ని కలిపి ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా మారుస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నెక్లెస్ రోడ్డు, శిల్పారామం పనులను ఆయన పరిశీలించారు. శిల్పారామంలో కార్ రేసింగ్, సైక్లింగ్, షాపింగ్, ఫుడ్‌కోర్టు, ఎంటర్టైన్మెంట్ అద్భుతంగా ఏర్పాటు చేస్తామని, స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు వచ్చేలా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ఎన్ని నిధులు ఖర్చయినా సరే పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెంది స్థానికంగా ఉపాధి అవకాశాలకు మార్గం ఏర్పడాలని మంత్రి అధికారులకు సూచించారు. మంత్రి వెంట అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, పర్యాటక శాఖ ఎండి మనోహర్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, కమిషనర్ ప్రదీప్‌కుమార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



శిల్పారామం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న మంత్రి

# తెలంగాణ అభివృద్ధే

# టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం..

**ఆత్మకూరులో రూ.ఐదున్నర కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి నిరంజన్ రెడ్డి**

**ప్రజా సంక్షేమం కోసం పని చేస్తా: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి..**

**అమరచింత, నవంబర్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి నిరంజన్ రెడ్డి అయిదున్నర కోట్లతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన కొన్ని సంవత్సరాల్లోనే తెలంగాణ అన్ని విధాల ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో తెలంగాణ అభివృద్ధి కోసం కంకణం కట్టుకొని పని చేస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనతో వచ్చిన రైతు బంధు, రైతు భీమా లాంటి పథకాలు భారతదేశమే కాకుండా ప్రపంచ దేశాల్లో చర్చనీయంశంగా మారిందని అందులో భాగంగానే ఐక్యరాజ్యసమితిలో తమ ప్రభుత్వ పథకాలు గుర్తింపు పొందాయని ఆయన అన్నారు. గతంలో పాలించిన పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించి ఎడారిగా మార్చే ప్రయత్నం చేశారని ఆయన విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత తమ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి మేరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొస్తున్నారని ఆయన అన్నారు.

**ప్రజా సంక్షేమం కోసం పని చేస్తాం:**
**మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి...**

ప్రచార ఆర్భాటాలను పక్కనపెట్టి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తాము ముందుకెళ్తు పని చేస్తున్నామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందుకే మొక్కలు నియోజకవర్గానికి మూడు మున్సిపాలిటీలు కొత్త మండలాల ఏర్పాటు చేసుకున్నామని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంత అభివృద్ధి ఆ ప్రజల యొక్క మంచి కోసం నిరంతరం ఆలోచిస్తూ ఉంటారని ఆయన అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో నేడు డివైడర్లు, సీసీ రోడ్లు, సెంటర్ లైటింగ్ కోసం రూ.ఐదున్నర కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి నిరంజన్ రెడ్డి తో కలిసి భూమిపూజ చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాయిత్రి రవికుమార్ యాదవ్, వైస్ ఛైర్మెన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారుశ్రీను, కమిషనర్ రమేష్ తో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

### ప్రభుత్వ పథకాలను

## పకడ్బందీగా అమలు చేయాలి...

**- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ...**

**వెల్దండ, నవంబర్ 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో పకడ్బందిగా అమలు చేయాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ విజయజైపాల్‌నాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా హజరయ్యారు. మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల తీరును ఆయా మండలాధికారులు సభలోచదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సభ దృష్టికి సమస్యలు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, వాటిని పూర్తి స్థాయిలో అమలు పరిచే బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఉందని, అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలో ఏమైన విద్యుత్ సమస్యలు ఉంటే అధికారులు తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్‌నాయక్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంపీటీసీలు మోతిలాల్‌నాయక్, చక్రవర్తిగౌడ్, జ్యోతి, సర్పంచ్‌లు యెన్నం భూపతిరెడ్డి, వెంకటమ్మ, దార్ల కుమార్, రామకృష్ణ, శంకర్‌నాయక్, పత్యనాయక్, గోరటి శ్రీనివాసు, గాలమ్మ, రేవతి, కుమార్, వీరయ్య, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మక్తల్,నవంబరు 21 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణానికి చెందిన జ్యోత్స్నకు రూ. 24000లు, ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామానికి చెందిన రేణుకకు రూ. 9 వేల విలువ గల ముఖ్యమంత్రి సభాయ నిధి చెక్కులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తన కార్యాలయంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారిందని, ఎవరు ఆపదలో ఉన్నా కూడా ప్రభుత్వం ద్వారా సహాయనిధి అందుతుందని బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలు ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు జుట్ల శంకర్, ఎల్లలింగ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## కర్ని గ్రామంలో మత్స్యకారుల దినోత్సవం

**నారాయణపేట,నవంబరు21 ప్రభాతవార్త :** మండలంలోని కర్ని గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడి ప్రతి ముదిరాజ్ బిడ్డకు అందే విధంగా చూస్తామని గ్రామ గ్రామాన ముదిరాజ్‌లు సంఘాలు ఏర్పాటు చేసుకుని అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న రంగప్ప ముదిరాజ్, ఎంపిటిసి గాసం నర్సింహ ముదిరాజ్, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు మత్స్య శాఖ సొసైటీ సభ్యులు వాకిటి వెంకటప్ప, పట్నం బాలప్ప, చిన్న తాయప్ప, దండు శ్రీను, శ్రీను, దండు రాములు, వెంకటేష్, గడ్డమీద బాబు, ఆర్ఎంపి దత్తు, దండు రాజు,చింతకాయల వెంకటేష్ పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న మత్స్యకార సంఘం నాయకులు

## పారిశ్రామిక సహకార సంఘ ఆవిర్భావ దినోత్సవం

**గండీడ్, నవంబరు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రపంచ మత్స్య పారిశ్రామిక సహకార సంఘఆవిర్భావదినోత్సవం సందర్భంగా ముదిరాజ్‌ల జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గండీడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్, ప్రధాన కార్యదర్శి ర్యాకం కేశవులు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శిలు గిరముని అంజిలయ్య, గిరముని వెంకటయ్య, బంటు సాయిలు, బంటు ఆంజనేయులు, దోమ వెంకటేష్, శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా కొమురె లక్ష్మయ్య, ఏవి రాములు, బంటు నర్సప్ప, గిరమోని శ్రీనివాస్, సర్పంచ్‌లు హనుమంతు, గోపాల్ వివిధ గ్రామా ముదిరాజ్ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు, కమిటి మెంబర్లు, గండీడ్ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత, వారి జీవన విధానం, అభివృద్ధి, విద్య, ఉద్యోగ పరంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సాధించాల్సిన ప్రాముఖ్యత గురించి వివరించారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

## నాగర్‌కర్నూల్ వాసవి క్లబ్‌కు అవార్డుల పంట

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు 21 ప్రభాతవార్త :** కల్వకుర్తి పట్టణంలో సోమవారం నిర్వహించిన లక్ష్మినారాయణ మహోత్సవంలో నాగర్‌కర్నూల్ ప్రతినిధులు బహుమతులు అందుకున్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాన్ డిస్కొన్ కార్యక్రమంలో జిల్లాలోని 42 వాసవి క్లబ్బులు పాల్గొనగా నాగర్‌కర్నూల్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి జ్యోతి రమణకుమార్ ఉత్తమ కార్యదర్శిగా, కంచర్ల సంపూర్ణ శ్యాంసుందర్ ఉత్తమ కోశాధికారిగా అవార్డులు అందుకున్నారు. నాగర్‌కర్నూల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కండెసాయిశంకర్, వనితక్లబ్‌కు సేవా అవార్డులను వాసవి క్లబ్ గవర్నర్ కల్వ హరికృష్ణ ప్రధానం చేశారు. నూతన వాసవి క్లబ్ కార్యవర్గాన్ని 2023 సంవత్సరానికి గాను నూతన గవర్నర్‌గా మేడిశెట్టి రామకృష్ణతోపాటు సెక్రెటరీగా ప్రవీణ్, కోశాధికారిగా ఆకుతోట మధుమోహన్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్, రీజన్ ఛైర్మన్ గంధం గీతా ప్రసాద్, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ వాస రమేష్‌బాబు, కొట్ర బాలాజీ, ఆకుతోట మధుమోహన్, జోన్ ఛైర్మన్ కోదండ రాములు, డివి నారాయణ, దొంతు శంకర్, వాస రాఘవేందర్, మిడిదొడ్డి రాధాకృష్ణ, బాదం నరేందర్, బాదం శివకుమార్, మాచిపెద్ది చందు తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న వాసవి క్లబ్ ప్రతినిధులు

## రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

**కల్వకుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త:** రైతు పక్షాన నిలిచి కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేసి మరోసారి సీఎం కేసీఆర్ నిజమైన ప్రజా నాయకుడనిపించుకున్నారని పీఏసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం సుద్ధకల్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న... కేంద్రమే కొర్రి పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రైతులకు అండగా నిలువాలని కోరారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, కేంద్ర ప్రభుత్వం వరి కొనుగోలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించి వారికి అండగా నిలుస్తామన్నారు. అదే విధంగా మత్స్య దినోత్సవం సందర్భంగా సుద్ధకల్ చెరువులో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ శ్యాం, సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి,ఉప సర్పంచ్ మల్లేష్ ముదిరాజ్, ఏఈఓలు పాషా, బాలస్వామి, రైతులు తదితరులు ఉన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

## ఐక్యతగా ఉంటే అందరు మనవాళ్లే..

**సిద్దిపేట జిల్లా కన్స్యూమర్ కోర్టు న్యాయమూర్తి వెంకటేష్**

**పెద్దమందడి,నవంబర్ 21 ప్రభాతవార్త:** మత్స్యకారులు అందరు కలిసికట్టుగా ఉంటేపార్టీలకు అతీతంగా అందరు మనవాళ్లే అవుతారని జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులందరు కలిసికట్టుగా ఉండాలని సిద్దిపేట కన్స్యూమర్ కోర్టు న్యాయమూర్తి వెంకటేష్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా పెద్దమందడి మండల కేంద్రంలో మత్స్యకారులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో ముదిరాజులు అందరు ఐక్యంగా ఉండాలని రాజకీయాంగాను ముందుకు రావాలని అందరు ఒకరికొకరు అందరు పరస్పర సహకారం అందించుకుంటేనే ముందుకెళ్లగలమని ఆయన పేర్కొన్నారు. ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏకు మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పై ముదిరాజ్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకువస్తున్నారని రానున్న కాలంలో బీసీ-ఏ కు మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో ముదిరాజ్ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగులకు ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ముదిరాజులు ఎక్కడైనా ప్రజా ప్రతినిధులుగా పోటీ చేస్తే ఆ ప్రాంతం ముదిరాజుల అందరు సహకరించి ఆయన గెలుపుకు కృషి చేయాలని రాజకీయంగా బలోపేతం అవుతూనే కమ్యూనిటీ పరంగా కూడా బలోపేతం అవుతామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి, ఉపసర్పంచ్ రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మత్స్య సహకార సంఘం సభ్యులు రామాంజనేయులు, నాగభూషణం, సత్యం తదితరులు పాల్గొన్నారు.



న్యాయమూర్తి వెంకటేష్ ను సన్మానిస్తున్న పెద్దమందడి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కురుమూర్తి

# నార్లోనికుంటలో శివాంజనేయస్వామి ఉత్సవాలు ప్రారంభం..

**- ఘనంగా ప్రణవపతాకావిష్కరణ పూజ - గీతాజ్ఞాన యజ్ఞం ప్రారంభం**

**దేవరకద్ర, నవంబరు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి ఉత్సవాలు సోమవారం అంగరంగా వైభంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 24వరకు స్వామి వారి ఉత్సవాలు జరుగనున్నాయి. అందులో భాగంగానే ఉత్సవాల మొదటి రోజు దేవస్థానం ముందు పచ్చని పందిరి వేసి స్వామివారి సన్నిధిలో ప్రణవపతాకావిష్కరణ పూజా కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే అఖండదీపారాధన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం,తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని వెండి ఆభరణాలు,రకరకాల పూలతో అలంకరించారు.

**గీతాజ్ఞాన యజ్ఞం ప్రారంభం**

నార్లోనికుంటలో శివాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా దేవస్థానంలో వేదపండితుల అధ్వర్యంలో శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞం సామూహిక గీతావహనం కార్యక్రమాన్ని కూడ సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. శివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు, హైద్రాబాద్‌లోని ఘట్‌కేసర్ ఆత్మభోధ పీఠం సదానంద యోగీశ్వరుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అఖండభజన కార్యక్రమాన్ని కూడ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



నార్లోనికుంట శివాంజనేయస్వామి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



దేవస్థానంలో పటానికి పూజలు చేస్తున్న వేదపండితులు

# ఘనంగా మత్స్యకార్మిక దినోత్సవం..

**పెద్ద ఎత్తున ముదిరాజ్‌ల ర్యాలీలు**

**మాగనూరు,నవంబరు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సోమవారం ఉదయం 10గం.లకు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘం నాయకులు, సభ్యులు ముదిరాజన కమ్యూనిటి నాయకులు ఘనంగా ర్యాలీలు నిర్వహించి వేద వ్యాసుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదే విధంగా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జెండా పండగ నిర్వహించారు. ప్రపంచ మత్స్యకారుల పండగ గురించి సంఘం అభివృద్ధి గురించి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి చర్చించారు. కార్యక్రమంలో మాగనూరు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పి.ఆంజనేయులు ముదిరాజ్, సంఘం సీనియర్ నాయకులు ఈశ్వరయ్య,కె.కృష్ణయ్య, ఎం.భరత్‌కుమార్, ఉపాధ్యక్షులు డి. ఆనంద్, కార్యదర్శి జి. నరేష్,కోశాధికారి పాటిమీ వెంకటయ్య, వాకిటి శ్రీనివాసులు, వాకిటి వెంకటయ్య, పులిమేని దేవప్ప, ఆంజనేయులు, నరేష్, దండు ఆంజనేయులు, దండు సత్యానారాయణ, దండు సాయిబన్న,బి. పరశురాం, బింగి భాస్కర్, ఉజ్జల్లి కృష్ణయ్య,రవి, మహదేవప్ప, పుంజనూరు వాబయ్య, గజ్జిశేఖర్, గ్రామ నాయకులు బసవరాజ్‌తో పాటు మహాదేవ్, పి. వంశీ, పి. సురేష్, మత్స్యకార సంఘం సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

# ఉపాధి కల్పించాలి... ప్రమాద భీమా పెంచాలి..

**జెండా ఆవిష్కరించిన మత్స్యకారుల సంఘం అధ్యక్షులు**

**గండీడ్,నవంబరు 21 ప్రభాతవార్త :** మత్స్యకారులకు అందాల్సిన నిధుల వాటాను అందించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్ అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ మత్స్య పారిశ్రామిక సహకారసంఘం ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశసంపదలో మత్స్యసంపద చాలా పెద్దదని రాష్ట్రంలో మత్స్యకారుల జనాభా ఎక్కువగా ఉందని మత్స్యకారులను ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నదని ఆయన అన్నారు. మత్స్యకారులకు ప్రమాద భీమా పెంచాలని, ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఎలో చేర్చాలని డిల్లీ నుండి వచ్చిన లేఖకు ఆమోదం తెలుపుతూ క్యాబినెట్ తీర్మానం చేసి బిసి ఎలో వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికలలో ముదిరాజ్‌లు ఎవరు టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయవద్దని పిలుపునిచ్చారు. ముదిరాజ్‌లను బిసి డినుండి బిసి ఎలో కలిపే విషయంలో ముదిరాజ్‌లందరు పార్టీలకతీతంగా ఒక తాటిపైకి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కొమురెల్లి లక్ష్మయ్య, ఏవి రాములు, బంగు నర్సప్ప, గిరమోని శ్రీనివాసులు, సర్పంచ్‌లు హనుమంతు, గోపాల్, ప్రధాన కార్యదర్శి రేఖ, కేశవులు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు గిరమోని అంజిలయ్య, గిరమోని వెంకటయ్య, బంటు సాయిలు, బంటు ఆంజనేయులు, దోమ వెంకటేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అంబరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**వెల్దండ, నవంబర్ 21, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా విరజిల్లుతున్న గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు.

**వసతి గృహ ప్లాన్‌ను సిద్ధం చేయండి...**

గుండాల అంబరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వసతి గృహ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాలక మండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రూ.10లక్షలతో వసతి గృహ నిర్మాణానికి నిధులు అందిస్తానని హామీ ఇచ్చానని, ప్రణాళికను తయారు చేస్తే త్వరలోనే పనులను ప్రారంభిద్దామన్నారు. గుండాల గ్రామంలోని ఆంజనేయస్వామికి రూ.2.50లక్షల నిధులతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ మైసయ్యతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అంజయ్యయాదవ్, పర్వత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, మల్లయ్య, రాఘవేందర్, రమేష్‌గౌడ్, భాస్కర్, రాహుల్, జగన్, కొండలుయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఆంజనేయస్వామిభివృద్ధికి భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

# సైన్సు ఎగ్జిబిషన్‌లో రాష్ట్రస్థాయికి పెబ్బేరు బాలుర ఉన్నత పాఠశాల ఎంపిక..!

**అభినందించిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు...**

**పెబ్బేరు,నవంబర్ 21 ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో పెబ్బేరు బాలుర ఉన్నత పాఠశాల రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్.జయరాములు, ఉపాధ్యాయులు సోమవారం విద్యార్థు లు సాయి ప్రియ, సానియా లను అభినందిస్తూ మెమోంటో ప్రశం స పత్రం అందజేశారు. ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్ విభాగంలో ఇంట్లోవాడుతున్న ఆర్గానిక్‌తో పెస్టిసైడ్ పురుగుల మందును ఏ విధం గా తయారు చేయాలో విద్యార్థులు తయారుచేసిన అంశానికి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికనట్లు హెచ్ఎం తెలిపారు. కుంకుడు కాయలు, పొగాకు, చద్దన్న, చామం తిపూలు, వేప ఆకులు, మిర్చి, వెల్లుల్లి తదితర పదార్థాలతో సూక్ష్మ జీవులు సంహారిణి తయారుచే సి ప్రదర్శించారని, దీనివల్ల మానవులకు ఎలాంటి హానిక జరగకపోవని, ఇంటి లో పెంచుతున్న పూల తోటలకు, పండ్లు మొక్కలకు వచ్చే తెగుళ్లను నివారించ వచ్చని దీని వల్ల ఎలాంటి ఖర్చు లేకుండ ఉంటుందని తెలిపారు. గైడ్ టీచర్స్ డి.కృష్ణయ్య,శ్రీవిద్య,పుష్పకుమారి,ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయులు బీసన్న, రంగారెడ్డి,బాలరాజు, విద్యార్థులు సాయి ప్రియ, సానియా లను అభినందించా రు.కార్యక్రమంలో అన్‌చార్జీ ప్రధానోపాధ్యాయు లు వరప్రసాద్ రావు, ఉపాధ్యా యులు మద్దిలేటి, సుమిత్రమ్మ, రమణమ్మ, అరుణ, శ్రీనివాస్ గౌడ్, జ్ఞానలక్ష్మి,నాగేంద్రం, మౌనిక, అనురాధ, స్వామన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతిని విద్యార్థులకు అందజేస్తున్న దృశ్యం



సైన్సు ఎగ్జిబిషన్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎగ్జిబిట్

## 29 నుంచి జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన:డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబరు 21 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు జిల్లాస్థాయి జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సైన్స్, గణిత ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని డీఈఓ గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. సమాచారం, కమ్యూనికేషన్ టెక్నాలజీ పురోగతి, పర్యావరణ రహిత పదార్థాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, నవీన ఆవిష్కరణలో చారిత్రక అభివృద్ధి, గణిత తదితర అంశాలలో ప్రదర్శనలు ఇవ్వాలని ఆయన సూచించారు. జూనియర్ విభాగంలో 6 నుంచి 8వ తరగతి వరకు, సీనియర్ విభాగంలో 9,10 తరగతుల విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలను రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక చేస్తామని, ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిని 9989921105ను సంప్రదించాలన్నారు. మంగళవారం ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణ, అవగాహన కొరకు మండల విద్యాధికారులు, జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్, కెజిబివిల ప్రత్యేక అధికారులకు సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

## చౌదర్‌పల్లి గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా తిరుపతయ్య

**వెల్దండ,నవంబర్21, ప్రభాతవార్త:** చౌదర్‌పల్లి గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా లొడిగే తిరుపతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులుగా రమేష్, కార్యదర్శిగా బాల్ లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు కావటి రాములు, కోశాధికారిగా బాలరాజు, సభ్యులు తిరుపతయ్య, కొండల్, బాల్‌రాలను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలమ్మ, రమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.



## కెనర బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్



**వెల్దండ, నవంబర్ 21, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గడిచిన సంవత్సరం 6 నుంచి 10వ తరగతుల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు విద్యాజ్యోతి పథ కం క్రింద స్కాలర్‌షిప్ చెక్కులు మం జూరయ్యాయి. మంగళవారం 6,7వ తరగతి విద్యార్థులకు రూ.2500లు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.5వేల స్కాలర్‌షిప్స్ చెక్కులను ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌తో కలిసి కెనరబ్యాంక్ మేనేజర్ విఠల్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నాగారం దాడితాండలో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**దేవరకద్ర,నవంబరు21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నాగారం దాడితాండలో సోమవారం భాదితుడికి యంపీపీ కెంగూరి రమా శ్రీకాంత్ యాదవ్ సియం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. గత కొన్ని రోజుల క్రితం తాండాలో శివమ్మ భర్త చిన్నలక్ష్మన్ అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం భాదితుడికి రూ.23వేల సియం రిలీఫ్‌ఫండ్ చెక్కును యంపీపీ అందజేశారు. ఈ సందర్భంగా యంపీపీ ప్రసంగిస్తూ నిరుపేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆనంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకద్ర మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,నవంబరు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 12 కింటాళ్ళ శ్రీరామధాన్యాన్ని రైతులు విక్రయానికితీసుకవచ్చారు. అయితే కింటాల్ ధాన్యానికి అత్యధికంగా రూ.2359 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ ధర పలికింది. అలాగే 1251 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యదికంగా రూ.2209 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1609 ధర పలికింది. అలాగే 156 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే అత్యదికంగా కింటాల్ హంసధాన్యానికి రూ.1909 ధర పలికింది. అతి తక్కువగా రూ.1609 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## దేవరకద్రలో ఘనంగా మత్స్యకార దినోత్సవం

**దేవరకద్ర,నవంబరు 21 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ముందు ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యసహకార సంఘంసభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



**కౌకుంట్లలో...** దేవరకద్ర మండలం కౌకుంట్లలో సోమవారం స్థానిక మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ ఈవి.గోపాల్,ఉపసర్పంచ్ నరసింహులు,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీలి ఊషన్నతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు,గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దగూడెంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం..

**వనపర్తి రూరల్,నవంబర్ 21 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పెద్దగూడెం గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు జెండా ఎగురవేసి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు చిన్న రాములు పాల్గొన్నారు. అదేవిధంగా ముదిరాజ్ సంఘ ప్రధాన కార్యదర్శి పుట్టబాలరజాు, పెద్దగూడెం గ్రామ ఎంపీటీసీ కురుమూర్తి, సొసైటీ ప్రెసిడెంట్ గోకం వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ విష్ణు, హనుమంతు, యు.కృష్ణయ్య, ఆర్.శివన్న, ఆర్.రమేష్, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.



# వాల్మీకి బోయలకు సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**వనపర్తి టౌన్,నవంబర్ 21 ప్రభాతవార్త:** వాల్మీకి బోయలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని సోమవారం 12వ రోజు రేవల్లి మండలం వాల్మీకుల నిరాహార దీక్ష వనపర్తి లో భాగంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ ఐక్య కార్యచరణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. వాల్మీకి బోయలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. వాల్మీకి బోయల నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతూ ఆయన మాట్లాడారు. ఎస్టీ రిజర్వేషన్ గురించి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి నా వంతుగా తీసుకెళ్తానని ఆయన అన్నారు. వాల్మీకి బోయలది న్యాయమైన డిమాండ్ అని అన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి స్టీరింగ్ సభ్యులు మాట్లాడుతూ కేసీఆర్ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాతలో చేర్చేందుకు చెల్లప్ప కమిషన్ వేశారని, నేటికీ చెల్లప్ప కమిటీ నివేదికను బయటపెట్టకపోవడానికి రాష్ట్రంలోని 6లక్షల పైచిలుకు వాల్మీకులకు సమాధానం చెప్పాలని అన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినట్లు గతంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చెప్పడం జరిగిందని కానీ నేటికీ కార్యరూపం దాల్చ లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వాదదన ఇలా ఉంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానం మాకు రాలేదని అంటుందని ఇలా అయితే వాల్మీకి బోయలకు న్యాయం ఎప్పుడు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1956కు ముందు వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో ఉండేవారని రాజకీయ నాయకుల కక్షసాధింపు వలన వాల్మీకులు బీసీలుగా గుర్తింబడిన వెనుకబాటు తనానికి ఆర్థికంగా సామాజికంగా వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు పోరాడుతాం. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు టికె కురుమన్న, వేణుగోపాల్, నీలస్వామి, మండ్ల దేవన్న నాయుడు, హరిశంకర్ నాయుడు, రాజనగరం సింగిల్ విండో చైర్మెన్ విజయ్ కుమార్, పెంట్లవెల్లి వెంకటేష్ నాయుడు, వాల్మీకి మహిళా కన్వీనర్ విద్యారాణి, వనపర్తి కౌన్సిలర్లు నాగన్న యాదవ్, సత్యం సాగర్, రఘు, రేవల్లి సర్పంచ్ సర్పంచ్ జగదీష్, స్వలేశ్వ, గొల్లపల్లి వాల్మీకి నాయకులు, గోవిందు, విష్ణు అనిల్, వెంకటయ్య, సూకి, కంచిరావు విష్ణు, నరసింహా, వెంకటేష్ నాయుడు వాల్మీకి పాల్గొన్నారు.



వాల్మీకి బోయలకు మద్దతు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

**వనపర్తి టౌన్,నవంబర్ 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల అన్యాక్రాంత కాకుండా ఆపాలని ఎంఆర్ఓ కు వినతిపత్రం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సమర్పించారు. ఈ సందర్భంగా అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ కలెక్టర్ ఆఫీస్ ముందు గల 86 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని సమాచారం వచ్చిందని ఆయన తెలిపారు. వెంటనే ఎమ్మార్వో ను కలిసి వనపర్తిలో ప్రభుత్వ భూములు దేవాదాయ భూములు చాలావరకు అన్యాక్రాంతం అవుతున్నాయని కనుక వెంటనే వాటిపై సర్వే చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములపై అన్యాక్రాంత భుములపై వినతిపత్రం చాలా సార్లు సమర్పించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రజావాణిలో కూడా పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిందని కానీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోనందున మీకు మరోసారి వినతిపత్రం ఇస్తూ మీ దృష్టికి చేస్తున్నామని వీటిపై చర్యలు తీసుకోని ఎడల జిల్లా వ్యాప్తంగా అచలపక్ష ఐక్యవేదిక ఆందోళనలు చేపట్టి కార్యక్రమాలు చేస్తుందని ఆయన హెచ్చరించారు. అలాగే ఈ మధ్య వేస్తున్న ప్రైవేటు వెంచర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని వేస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు జానపేట రాములు, అడ్వకేట్ ఆంజనేయులు, రాజనగరం రాజేష్, పొట్టిలేని గోపాలకృష్ణ నాయుడు, వైఎస్ఆర్టీపీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్ఓకు వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్ష నాయకులు

## ఏబీవీపీ జిల్లా నూతన కన్వీనర్‌గా జగదీశ్

**వనపర్తి టౌన్,నవంబర్21 ప్రభాతవార్త:** అచలభారతీయ విద్యార్థి పరిషత్ పాలమూర్ విభాగ్ అభ్యసవర్గ ఈనెల 19,20 తేదీలలో నారాయణపేట జిల్లా మరికల్‌లో జరిగాయి. దీనిలో జల్లాఘణపురం మండలం సల్కలాపురం గ్రామానికి చెందిన జగదీశ్ ను వనపర్తి నూతన జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జగదీశ్ ను జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యలపైఎల్లప్పుడు పోరాటం చేస్తానని ఆయన అన్నారు.



వనపర్తి ఏబీవీపీ నూతన కన్వీనర్ జగదీశ్

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



బస్టాండ్ ఆవరణలో జెండా ఎగురవేస్తున్న ముదిరాజులు

**ఖిల్లాగణపురం,నవంబర్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మత్స్యకార సహకార సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ముదిరాజులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మత్స్యకార దినోత్సవాన్ని సంప్రదాయంగా జరుపుతున్నామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్మికులకు పనిముట్లు ఉచిత జీవిత భీమా పథకాలను కల్పిందని అన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవతో ముదిరాజుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. విద్యాపరంగా, ఉద్యోగపరంగా గాని అనేక తరాలుగా జరుగుతున్న అన్యాయాన్ని ముదిరాజులను బీసీ–డీ నుండి బీసీ–ఏ లోకి మార్చలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కార్పోరేషన్ కోసం వెయ్యికోట్లు కేటాయించాలని అన్నారు. మత్స్యకార కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయించాలని అన్నారు. తెలంగాణ ఫిడరేషన్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి నదులు రిజర్వాయర్లలో భారీ ఎత్తున చేపల పంపిణీ చేపట్టి వచ్చే ఆదాయాన్ని మత్స్యకారులకు పంచాలని తెలంగాన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షులు సాయి, కృష్ణయ్య, గోనెల విష్ణు, అన్ని గ్రామాల ముదిరాజులమత్స్యకార సంఘంఅధ్యక్షులు,యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



**గంగపుత్ర కాలనీలో:** మండల కేంద్రంలోని గంగపుత్ర కాలనీలో గంగపుత్రులు సోమవారం మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గంగపుత్రకాలనీ వాసుల కార్యాలయం ముందు జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపలు పట్టే గంగపుత్రుల సౌకర్యార్థం ఉచిత చేపపిల్లల పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణలోని గంగపుత్రులకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంల గంగపుత్ర సంఘం ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, డైరెక్టర్లు గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**పెబ్బేరు,నవంబర్ 21 ప్రభాతవార్త:** ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని మండలంలోని తోమాలపల్లి గ్రామంలో పెబ్బేరు మత్స్య కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రన్ ఫర్ ఫిషరీస్ అనే అంశంపై ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారి ముత్తప్ప వరల్డ్ ఫిషరీస్ డే గురించి వివరించారు. అసోసియేట్ డీన్ నాగలక్ష్మి, అధికారి ఇన్చార్జి విద్యార్థి వ్యవహారాలు డా.భానుప్రకాష్ మాట్లాడుతూ చేపల వల్లకలిగే ఉపయోగాలను చేపమాంసం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కోడి, పొట్టేలు మాంసం కన్నా చేపల మాంసంలో అధిక పోషకాలు ఉంటాయని వారు వివరించారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ద్వారా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ మధు, ఎంపీటీసీ లావణ్య మొగులయ్య, మత్స్య కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముదిరాజ్ మత్స్యకార దినోత్సవం



మత్స్యకార జెండాను ఎగుర వేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,నవంబర్ 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ తెలుగు మత్స్యకార సంఘం అధ్యక్షుడు కాగితాల లక్ష్మీనారాయణ అధ్యక్షతన ప్రపంచన మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయ చైర్మెన్ లక్ష్మయ్య వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు చిన్న రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ మాట్లాడుతూ మంత్రి తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. మత్స్యకారులకు సభ్యుడితో వాహనాలు ఇవ్వడం ఆశించలేక విషయమని ముదిరాజ్ మత్స్యకారుల ప్రధానమైన డిమాండ్లు బీసీడీ నుంచి ఏకుమార్చి విద్యా ఉద్యోగ అవకాశాల్లో కల్పించాలని మత్స్య పారిశ్రామికు రూ.3వేలకోట్లు బడ్జెట్‌ను కేటాయించాలని ఫిషరీస్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి రూ.1వెయ్యి కోట్ల ఫండ్ ఏర్పాటు చేయాలని చెరువులు, కుంటలు నీటిపై పూర్తి యాజమాన్య హక్కు మత్స్య సంపదపై మత్స్యకారులకు ముదిరాజ్ లకు కేటాయించే విధంగా జీవో జారీ చేయాలని జిల్లా స్థాయిలో అన్ని సొసైటీలకు ఎన్నికలు జరిపి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంత్రి నిరంజన్ రెడ్డి మత్స్యకారుల తరుపున సీఎం కేసీఆర్ ను ఒప్పించి న్యాయమైన కోరికలు తీర్చే విధంగా ప్రయత్నం చేయాలన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా మత్స్యకారుల తరుపున జిల్లా కేంద్రంలో ఒక ఎకరా స్థలాన్ని మస్తేభవంతు కేటాయించినందుకు నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి పుట్ట బాలరాజు, అధ్యక్షులు బలమోనికృష్ణయ్య,ఉపాధ్యాయులు లక్ష్మయ్య, రగంన్న, శాంతయ్య, పిట్టలశ్రీను, మేఘనాథ్,కోశాధజకారి రంగస్వామి, మన్యం, మత్స్యకారులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

# రైతు కష్టం తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్

▸▸ ఎంపీపీ బక్క రాధ ▸▸ పీఎసీఎస్ సహకార కేంద్రం సహకారంతో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఊర్కొండ, నవంబర్21, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ రైతు కష్టం తెలిసిన వ్యక్తి కావడంతోనే అన్నదాతకు వెన్నుదండుగా నిలుస్తున్నారని ఊర్కొండ మండల ఎంపీపీ బక్క రాధ అన్నారు. ఊర్కొండ మండల కేంద్రంలో జడ్చర్ల ఎమ్మెల్యే ఆదేశానుసారం కల్వకుర్తి పీఎసీఎస్ సహకార కేంద్ర సహకారంతో వరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ సంస్థలకు తెలంగాణ పుట్టినిల్లుగా నిలుస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ రూ.35వేల కోట్లను తీసుకొచ్చి రైతులు పండించిన చివరి పంట వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ కొమ్ము రాజయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఖలీంపాష, ఉప సర్పంచ్ నారాయణ, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగయ్య, పీఎసీఎస్ సీఈఓ వెంకట్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు పోల నరేష్, టీఆర్ఎస్ నాయకులు కొమ్ము శ్రీను, బండి మల్లేష్, రాచకొండ గోపి, చంద్రకాంత్, శ్రీశైలం, కాంటం సందీప్, పోలే చందు, పోలే ప్రసాద్, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు, ఏఈఓ అరుణ, రైతులు తదితరులు ఉన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రాధ

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**వనపర్తి టౌన్,నవంబర్ 21 ప్రభాతవార్త:** భారత ప్రజాస్వామ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయని తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఖాదర్ పాష విమర్శించారు. సోమవారం స్థానిక జన సమితి కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ జనసమితి పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఖాదర్ పాష మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యాన్ని వెన్నముకగా ఉన్న ఎన్నికల ప్రక్రియను కాంట్రాక్టర్ల ఓట్ల కొనుగోలు లాభసాటి వ్యాపారాంగా మార్చారని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికలు దీనికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల్లో పోటాపోటీగా డబ్బులు పంచి ఓటర్లను ప్రలోభ పెట్టారని విమర్శించారు. ఈ అవినీతి రాజీకయాలను ప్రజల్లో వివరించి రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని అందుకు ప్రజలను చైతన్య పరచాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి ముసుగులో జరుగుతున్న అవినీతిని ప్రజలకు వివరించాలని కోరారు. అన్ని మండల గ్రామాల్లో రైతు పండించిన ఒక ఒడ్లను కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్ల కొనుగోలును వేగవంతం చేసి వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసమితి ఉపాధ్యక్షుడు కె.బాలు, మండల అధ్యక్షులు పిక్కిలి బాలయ్య, జనసమితి టౌన్ అధ్యక్షుడు కె.రఘు నాయుడు, టౌన్ ప్రధాన కార్యదర్శి శాంతారాం నాయక్, బీసీ సంఘం జిల్లా నాయకులు లింగస్వామి, పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జనసమితి నాయకులు

# తెలంగాణ మాల మహానాడు కల్వకుర్తి పట్టణ కమిటీ ఎన్నిక

**కల్వకుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ మాల మహానాడు కల్వకుర్తి పట్టణ కమిటీని జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసుల ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా సామ నాగరాజు, ఉపాధ్యక్షులుగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా గోరటి అజయ్ కుమార్, కార్యదర్శులుగా రవి, ఎస్.బాలకృష్ణ, నాని, కోశాధికారిగా ఏకుల రమేష్, సంయుక్త కార్యదర్శిగా బీసా మైబు, సలహాదారులుగా రావుల చెన్నకేశవులు, ముఖ్య సలహాదారులుగా కనుక సత్యనారాయణలను ఎన్నుకున్నారు. నతనంగా ఎన్నికైన పట్టణ కమిటీకి ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలను చైతన్యవంతులుగా తీర్చిదిద్ది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని, సరైన న్యాయాన్ని ఎన్నుకున్నప్పుడే మన పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని, తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అనుకూలంగా ఉంటాయన్నారు. మాలలకు ఎక్క అన్యాయం జరిగిన అక్కడ పోరాడటానికి తెలంగాణ మాల మహానాడు ముందుంటుందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని సక్రమంగా మాల, మాల ఉప కులాలకు అందించాలన్నారు. కార్యక్రమంలో తాలూకా ప్రధాన కార్యదర్శి బంది సుదర్శన్, గౌరవ అధ్యక్షురాలు కనుక భారతి, డివిజన్ కమిటీ కార్యదర్శి సామ బాలరాజు, సీనియర్ నాయకులు గోరటి జంగయ్య తదితరులు ఉన్నారు.



పట్టణ కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

## ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని సిలార్‌పల్లి గ్రామానికి చెందిన వడ్డె దుర్గప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఐకృత ఫౌండేషన్ సభ్యులు సోమవారం దుర్గప్రసాద్‌ను పరామర్శించి ఐకృత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి దుర్గప్రసాద్ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాములు, శేఖర్, బాల్‌రాజు, వెంకటేష్, ఐకృత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతిరాజు,గణేష్, హసన్, షఫీ, శేఖర్, జహంగీర్, గ్రామస్తులు ఉన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన పెబ్బేరు



పురవీధుల్లో భజన చేస్తున్న అయ్యప్ప స్వాములు

**పెబ్బేరు,నవంబర్ 21 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. గురు స్వాముల ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఆలయంలో వేదమంత్రోచ్చరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు మాలధారణ చేసిన స్వాముల చేత మాలికార మాతా దేవి, అయ్యప్ప స్వాములకు అభిషేకాలు చేశారు.అనంతరం ఆలయం ముందు యంజ్ఞాలో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన ట్రాక్టర్పై ఆలయం నుండి పెబ్బేరు మున్సిపాలిటీలోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. సుభాష్ చౌరస్తాలో స్వాములు అయ్యప్పను స్మరించుకుంటూ పేట తుల్లి ఆట ఆడారు. పట్టనంలోని పెద్దలు అయ్యప్ప స్వాములు పెద్దఎత్తున పాల్గొని భజనలు చేస్తూ స్వామియే శరణంఅయ్యప్పఅంటూ అయ్యప్పను స్మరిస్తూ ఊరేగింపు నిర్వహించారు. దాదాపు మూడు గంటల సాగిన శోభయాత్ర ముగించుకొని అనంతరం పెబ్బేరు సమీపంలోని కృష్ణ నదిలో స్వామికి స్నానాలు ఆచరింపజేసి అనంతరం ఆలయానికి చేరుకున్నారు. గురుస్వాములు ఆలయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు.

## విద్యార్థులకు చెకుముఖి పరీక్షలు



**ఖిల్లాఘణపురం,నవంబర్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని విద్యా సంస్థల్లో సోమవారం జన విజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఉషారాణి పరీక్ష పత్రాలను ఆవిష్కరించారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో చెకుముకి పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి పాఠశాలలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను మంగళవారం మధ్యాహ్నం ఎమ్మార్సీ భవనానికి తీసుకురావాల్సి ఉంటుందని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థిలను ఎంఈఓ అభినందిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణాదేవి,వేణుగోపాల్ రెడ్డి, అజీబ్ బాష,వెంకటస్వామిగౌడ్, లలితా,ప్రశాంతి,వాణికుమారి, పాల్గొన్నారు.

## విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలి



వనపర్తి బస్సు డిపో సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**వనపర్తి టౌన్,నవంబర్ 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో అనేక గ్రామాలకు విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం వనపర్తి డిపో సిబ్బంది టి.కె రెడ్డి కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో వందలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతి నెల వందల రూపాయలు పెట్టి బస్సు పాసులు తీసుకుంటున్న వారికి మాత్రం సమయానికి అనుగుణంగా బస్సు సౌకర్యాలు లేకపోవడంతో వనపర్తి జిల్లా కేంద్రానికి ఉదయం 11గంటలకు చేరుకోవడం జరుగుతుంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. గతంలో మాదిరిగానే రేమొద్దుల మీదుగా రాజాపూర్, సింగాయిపల్లి, మాచుపల్లి, తిరుమలాపూర్, మున్ననూర్, అప్పాయిపల్లి మీదుగా బస్సులు నడిపించి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా సమస్యలను పరిష్కరించాలని వనపర్తి డిపో సిబ్బంది ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కుమార్, యుగంధర్, వంశీ, మహేష్ తదితరులు ఉన్నారు.

## అబ్దుల్‌షా ఖాద్రి దర్గాలో ప్రత్యేక పూజలు

**కొత్తకోట,నవంబరు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాచారంపేట గ్రామంలో అబ్దుల్ షా ఖాద్రి దర్గా ఉత్సవాలు సోమవారం నుండి మొదలయ్యాయి. దర్గా ఉర్సు ఉత్సవాల్లో జడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపిపి గుంత మౌనిక, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, మాజీ వైస్ ఎంపిపి గుంత మల్లేష్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది అబ్దుల్‌షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలకు మండల ప్రజలతో పాటు జిల్లా నలుమూలల నుండి భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకోనున్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా దర్గాను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. సర్పంచ్ చంద్రకళ గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రాములు యాదవ్, ఉర్సు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్

## విద్యార్థులు సామాజిక సేవ చేయడం అభినందనీయం

● జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్‌గౌడ్



జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కొత్తకోట, నవంబరు 21 ప్రభాతవార్త:** విద్యార్థులు సామాజిక సేవ చేయడం అభినందనీయమని జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పాలెం గ్రామంలో మోజర్ల ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఆయనతో పాటు ఎంపిపి గుంత మౌనిక ప్రారంభించారు. ఈ శిబిరం ఈనెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు కొనసాగుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవ చేయడం విద్యార్థుల కర్తవ్యమని అన్నారు. రైతుల పంట మార్పిడి గురించి ఆలోచన చేయాలని అదేవిధంగా ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో రైతుల ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. అంతకు ముందు జడ్పీ వైస్ ఛైర్మన్‌తో పాటు ఎంపిపి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



మత్స్యకారుల దినోత్సవం జరుపుకుంటున్న ముదిరాజ్ సొసైటీ సభ్యులు

**లింగాల, నవంబరు 21 ప్రభాతవార్త:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం లింగాల మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అంతకు ముందు ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండమోని సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ముదిరాజ్ సొసైటీ సభ్యులకు రైతులకు ఏవిధంగా అయితే సాధారణ మరణానికి రైతు భీమా కల్పిస్తున్నారో అదేవిధంగా ముదిరాజ్ సొసైటీ సభ్యులకు సాధారణ మరణానికి కూడా రూపాయలు రూ. 5 లక్షల భీమా వర్తింపజేయాలని సొసైటీ తరపున విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఎకు మార్చాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ అధ్యక్షులు మేకల నిరంజన్, గౌరవ అధ్యక్షులు గుడి శ్రీనివాసులు, యూత్ ఉపాధ్యక్షులు కోళ్ల శ్రీనివాసులు, యూత్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, సలేశ్వరం వివిధ గ్రామాల ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**మహ్మదాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త:** బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం మహ్మదాబాద్ మండల కేంద్రంలో బాలల హక్కుల వారోత్సవాలు అవగాహన, ర్యాలీని చైల్డ్‌లైన్ 1098 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు, విద్యా, భవిష్యత్‌లో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రతతలు వివరించడం జరిగింది. ఈ ర్యాలీలో చైల్డ్‌లైన్ 1098 కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు, చాంద్‌పాషా, స్కూల్ హెడ్‌మాస్టర్ జైపాల్‌రెడ్డి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మైనార్టీ కళాశాల విద్యార్థులు

**కొత్తకోట, నవంబరు 21 ప్రభాతవార్త:** కొత్తకోటలోని మైనర్టీ జూనియర్ కళాశాల దేవరకద్ర బాలుర 1) నుండి రాష్ట్రస్థాయి అత్యపత్య పోటీలకు కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటి ఎండి ముంతాజుద్దిన్, ప్రిన్సిపాల్ ఖదీర్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎంఈసి విద్యార్థి అనిల్ కుమార్, ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న షేక్‌ఖైఫ్ ఎంపికయ్యారు. హర్యానాలో జరిగేస్థాయి అత్యపత్య పోటీల్లో ఈ విద్యార్థులు ఆడనున్నారు. ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు మన రాష్ట్రం ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం తప్పక చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రాజేష్‌కుమార్

**కల్వకుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త:** ఓటర్ ఐడీకి ఆధార్‌ను అనుసంధానం చేయుటకు పట్టణ పరిధిలోని బూత్ లెవల్ అధికారులతో ఆర్డీఓ రాజేష్‌కుమార్ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే బూత్ లెవల్ అధికారులు ఆధార్ అనుసంధానం కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంరెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి కమీషనర్ శివకృష్ణ, బూత్ లెవల్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, నజీర్, అన్సారి, అరుణ్ తదితరులు ఉన్నారు.

## రిటైనింగ్ వాల్ నిర్మాణం నాణ్యతగా చేపట్టాలి



**కల్వకుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలో గాంధీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో గణనీయంగా నిర్మాణమవుతున్న మార్కెట్ ప్రధాన రోడ్డు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఉండాలని రోడ్డు ధృఢత్వం కొరకు రూ.30లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. నాణ్యత లోపించకుండా చాలా నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ శివకృష్ణ, జంగయ్య, రమణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా నెట్ బాల్ జట్ల ఎంపిక

**కల్వకుర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నెట్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు విక్రమ్ ఆదిత్య రెడ్డి కాజా ఖాన్ ఆదేశానుసారం ఈ నెల 23న జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల నెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక ఈ నెల 23న మహబూబ్‌నగర్ జెడ్పీ మైదానంలో నిర్వహించనున్నారు. ఈ ఎంపికల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25 నుంచి 27వరకు నిజామాబాద్‌లో నిర్వహించే 5వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. మిగతా వివరాలకు మైనుద్దిన్, రాము 9705467672, 6305122206 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# మూడున్నరకే స్కూల్ మూత!

◆ 30 నిమిషాల ముందే పాఠశాలను మూసివెళ్లిన టీచర్!
◆ ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం
◆ అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటనలు
◆ ప్రభుత్వ పాఠశాలలో సరిగా చదువు లేకపోవడంతో ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గ చూపుతున్న తల్లిదండ్రులు




పాఠశాలకు ఉపాధ్యాయులు తాళం వేసి వెళ్లడంతో బయట కూర్చున్న విద్యార్థులు

**మహ్మదాబాద్, నవంబరు 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో పిల్లల జీవితాలతో ఉపాధ్యాయులు చెలగాటమాడుతున్నారు. నిత్యం మహ్మదాబాద్ మండలంలో ఏదో ఒక పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో మూతపడుతున్న ఏకోపాధ్యాయ పాఠశాలలు ఇందుకుగాను మహ్మదాబాద్ మండల పరిధిలోని బోయ గుడిసెలోని ఏకోపాధ్యాయ పాఠశాలలో టీచర్ సోమవారం పాఠశాలను మూడున్నరకే ముగించుకుని ఇంటికి వెళ్లిన ఘటన చోటు చేసుకుంది. అక్కడే ఉన్న పిల్లల్ని మీ టీచర్ ఎక్కడికి వెళ్లిందని అడగగా మా టీచర్ ఇంటికి వెళ్లింది మమ్మల్ని స్కూల్ దగ్గర ఆడుకుని టైం అయ్యాక ఇంటికి వెళ్లండని చెప్పి వెళ్లిందని పిల్లలు సమాధానం ఇచ్చారు. బోయ గుడిసె పాఠశాలలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను టైం కాకముందే ఇలా వదిలేసి పోతే పిల్లలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని తమ పిల్లలను ఇంత నిర్లక్ష్యంగా వదిలిపెట్టి వెళ్తే ఎలా అని మండిపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నా కూడా కొన్ని పాఠశాలలో మాత్రం పిల్లలకు తెలుగు కూడా చదవని పరిస్థితిలో ఉన్నారు. గ్రామాల్లో సమయపాలన పాటించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువు సరిగ్గా లేదని చాలా గ్రామాలలో తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాల వైపు పంపించేందుకు గ్రామాలలో పిల్లలు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సరిగా ఉండి పిల్లలకు చదువు సరిగా నేర్పిస్తే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలతో కళకళలాడుతాయి. కాని ఉపాధ్యాయులు మాత్రం చాలా నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాలలకు సమయపాలన పాటించకుండా వెళ్తున్న కూడా అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. మండలంలో నిత్యం ఏదో ఒక గ్రామంలో ఇలాంటి వరుస ఘటనలు జరుగుతున్నాయి. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మండల విద్యాధికారిని సంప్రదించగా సమయపాలన పాటించకుండా వెళ్లిన ఉపాధ్యాయులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎంఈఓ వెంకటయ్య తెలిపారు.

## చరిత్రను తిరగరాసిన స్వాగత ర్యాలీ

◆ అచ్చంపేట ప్రజల ఆత్మీయ స్వాగతం జీవితంలో మర్చిపోను : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**ఉప్పునుంతల, నవంబరు 21 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజానీకం పలికిన ఆత్మీయ స్వాగత ర్యాలీ అచ్చంపేట చరిత్రను తిరగరాసిందని, ఇంక పెద్ద ఎత్తున స్వాగతం పలికిన అచ్చంపేట ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం ఉప్పునుంతల మండలంలోని ఉప్పరిపల్లి సమీపంలో మండలంలోని ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. గ్రామాల వారిగా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామాలలో చేపట్టిన పనులు, చేయాల్సిన పనులు, పెండింగ్ పనులు, పార్టీ ప్రతిష్టపై పూర్తిస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణం పోయినా ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టే వ్యక్తిని కాదన్నారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజానీకం దాదాపు 20 వేల మంది వరకు స్వచ్ఛందంగా తరలివచ్చి 60 కి.మీ. వరకు ఆత్మీయ స్వాగతం తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారని, ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటానని అన్నారు. అడుగడుగునా పెద్ద ఎత్తున స్వాగతం తెలియజేసిన తీరు అచ్చంపేట చరిత్రలో ఎప్పుడు జరగలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోవద్దని అందరం అభివృద్ధిపైనే దృష్టిపెట్టి పని చేద్దామని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని వచ్చే ఎన్నికలలో దాదాపు లక్ష మెజార్టీతో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతగా ప్రజల మధ్యన ఉండి పని చేయాలని సూచించారు. తొందరలోనే సీఎం కెసిఆర్ నియోజకవర్గానికి వస్తారని అన్ని పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు పెరిగాయని ప్రజాస్వామ్య బద్ధంగా ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీటిసి ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవింద్రరావు, మాజీసర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, పాల శీతలీకరణ కేంద్రం ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమౌళి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాలునాయక్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, హరితహారం పనులను వెంటనే పూర్తి చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



హరితహారం మొక్కలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**మదనాపురం, నవంబరు 21 ప్రభాతవార్త:** పారిశుద్ధ్యం, హరితహారం కార్యక్రమం పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మదనాపురం, ఆత్మకూర్ మండలాలను సందర్శించి పారిశుద్ధ్యం, హరితహారం పనులను ఆయన పరిశీలించారు. మదనాపురం పరిధిలోని పారిశుద్ధ్యం, త్రాగునీరు, మురుగు కాలువలు, తడి, పొడిచెత్త సేకరణ పనులను, రోడ్లకు ఇరువైపుల ఉన్న మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆత్మకూర్ మండలంలోని బాలకిష్టాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అవెన్యూ ప్లాంటేషన్, చెట్ల మధ్యన పొదలు తొలగించడం, రోడ్డువెంట మొక్కలను నాటడం, నర్సరీలలో కలుపు మొక్కలను తొలగించడం, మొక్కలకు సాసరింగ్ చేయడం, నర్సరీల కుండీలను నింపడం, కంపోస్టు తయారీ, స్మశాన వాటికలు, బయో ఫెన్సింగ్ తదితర పనులను ఎప్పటికప్పుడుపర్యవేక్షించాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 17వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి



ఎస్ఎఫ్ఐ మహాసభల పోస్టర్ ను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**అమరచింత, నవంబర్ 21 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ వాల్ పోస్టర్లు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ముందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభలు 2022 డిసెంబర్ 13నుండి 16 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతాయని అన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 29రాష్ట్రాల సెంట్రల్ యూనివర్సిటీల నుండి 1500మంది విద్యార్థులు ప్రతినిధులు వివిధ రంగాలకు చెందిన అతిథులు పలు దేశాల నుండి విద్యార్థి నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. భారతదేశంలో 50లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉంది దేశంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిత్యం పోరాడుతున్నాది ప్రస్తుతం కేంద్ర పాలకుల విద్యను అంగడి సరుకుగా మారుతున్నాయి అణగారిన పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 32వేల కోట్ల రూపాయలు స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని పెరిగిన ధరలకు అనుకూలంగా స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెంచాలని వేలాదిమంది విద్యార్థులను కదిలించి పోరాటాలునిర్వహించిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడి 8ఏళ్లు గడుస్తున్న విద్యావ్యవస్థలో ఎలాంటి మార్పులు నోచుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ఇచ్చిన హామీలు కావడం లేదని ప్రభుత్వం యూనివర్సిటీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ చాంపియన్‌గా ఉద్యమించి విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ కే పోరాటం చేస్తుందని విద్యార్థుల చైతన్యం చేస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన చరిత్రగల సంఘం విద్యార్థి పోరాటాలకు దిక్సూచిక కానున్న ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలు 4రోజుల పాటు హైదరాబద్ నగరంలో జరగనున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు చైతన్యం చేస్తూ సెమినార్లు సైన్స్ అండ్ కల్చరర్ ఫెస్ట్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఈ మమాసభల విజయవంతానికి భవిష్యత్తు విద్యార్థి ఉద్యమాలకు చేయూతనివ్వాలని ఆశయబలం తప్ప ఆర్థిక బలంలేని ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభల జయప్రదానికి ఆర్థిక సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అవినాష్, మండల నాయకులు అక్బర్, వంశీ, ప్రకాష్, శివ, అశోక్, దినకర్, రాకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో విద్యార్థులలో ప్రతిభ వికసిస్తుంది



**గండీడ్, నవంబరు 21 ప్రభాతవార్త:** రామలింగేశ్వర స్వామి ఎంపియుపిఎస్ రుసుంపల్లి పాఠశాలలో విద్యార్థులకు ధ్యానంలో మెళకువలు నేర్పించారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ధ్యానం మానసిక పరిశుభ్రతకు ఇది ఒక ముఖ్యమైన పద్ధతి, ప్రశాంతతో కూడిన మనస్సు, మంచి ఏకాగ్రత, అవగాహన స్పష్టత, సమాచార అభివృద్ధి, మానసిక నైపుణ్యాలు ధ్యానం వల్ల వృద్ధి చెందుతాయని అదేవిధంగా మానవుల ప్రతిభ ధ్యానం ద్వారా వికసించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఎం చంద్రకాంత్, ఉపాధ్యాయులు గోపాల్, కుర్మయ్య, లాలయ్య, అసద్‌లు పాల్గొని విద్యార్థులకు ధ్యానంలో మెలకువలు నేర్పించిన రామలింగం స్వామీజీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో ధ్యానం ద్వారా మానసిక పరిపక్వత పొంది భవిష్యత్తులో ఉత్తమ స్థితిలో ఉండాలని తెలిపారు.

## ధ్వజస్థంభ పున:ప్రతిష్టకు మంత్రికి ఆహ్వానం



మంత్రిని కలిసిన రంగాపూర్ గ్రామస్థులు

**పెబ్బేరు, నవంబర్ 21 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీచింత వెంకటేశ్వర స్వామి ధ్వజస్థంభ పున:ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ఆహ్వానించినట్లు రంగాపూర్ గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సమేదాయంలో మంత్రిని కలిసి కార్యక్రమానికి సహాయం చేయాలని అడడగా నావంతు నేను సహాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు కృష్ణారెడ్డి, పెద్దింటి పద్మావెంకటేష్, గ్రాబ టీఆర్ఎస్ అధ్యక్షులు కావలి వెంకటస్వామి, ఎస్.గట్టయ్య, ఆలేటి బెచ్చన్న, దేవేందర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రామలింగం, మిద్దెరాములు, వెంకటస్వామిగౌడ్, బండమీది రాములు, ఆంజనేయులు, రవి, దాది బాలకృష్ణ, గొడుగు ఎల్లస్వామి, బొజ్జన్న, చిన్న రాయుడు, బీసన్న, మసీదు కురుమన్న, విక్రం, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులకు పునరుజ్జీవం

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబరు 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎండిన చెరువులకు మిషన్ కాకతీయతో జీవం పోసి మత్స్యకారులకు పునరుజ్జీవం చేసింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి, కాళేశ్వరం నిర్మించి కాలువలతో చెరువులను నింపడంతో చెరువులు నిండుకుండల్లా మారాయన్నారు. ఉచిత చేపపిల్లల పంపిణీతో మత్స్యకారుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబన చేకూరిందన్నారు. మంచినీటి చేపల పెంపకంలో తెలంగాణ నేడు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉందన్నారు. గ్రామ గ్రామాన చేపలు అందుబాటులో ఉండడంతో సామాన్యులకు పౌష్టికాహారం అందుబాటులో ఉందన్నారు. అందుబాటులో ఉన్న పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన తెలంగాణ సమాజం తయారవుతుందన్నారు. మత్స్యకార కుటుంబాలకు టిఆర్ఎస్ పాలనలోనే న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**వెల్దండ, నవంబర్ 21, ప్రభాతవార్త:** మర్రిగుంత తాండ సర్పంచ్ శ్రీను నాయక్ తల్లి ఇటీవల మృతి చెందారు. సోమవారం శ్రీనునాయక్ కుటుంబాన్ని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించి శ్రీనునాయక్ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌ను పరావర్శించిన వారిలో జెడ్పీటీసీ విజితారెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, చెర్కూర్ ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్, బలుసలపల్లి సర్పంచ్ లింగమ్మ దశరథ్‌నాయక్, టీఆర్ఎస్ నాయకులు జంగయ్యయాదవ్, ఆనంద్‌రెడ్డి, శ్రీనునాయక్, లక్ష్మణ్‌నాయక్, రాజుయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సమస్యలు అధికమిస్తేనే విద్యార్థులకు భవిష్యత్తు



**ఊర్కొండ, నవంబర్ 21, ప్రభాతవార్త:** విద్యార్థులు సమస్యలు అధికమిస్తూ... చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే భవిష్యత్తు ఉంటుందని క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ అన్నారు. సోమవారం ఊర్కొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ గ్రామాల విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఆంగ్ల పదజాల పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమస్యల ను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి నర్సింహ్మారావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి బాదం రాఘవేందర్, సభ్యులు కిషన్, ప్రధానోపాధ్యాయులు బాలయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**గండీడ్, నవంబరు 21 ప్రభాతవార్త :** ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర లభిస్తుందని ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ గిరమోని లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సల్కర్‌పేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు అమ్ముకుని మోసపోకూడదని ప్రతి రైతు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జితెందర్‌రెడ్డి, ఎపిఎం బాలకృష్ణ, విఓఎలు మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.